# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.**31.05.2025**.

**<u>పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు</u>**

- **సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.**
- **ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.**
- **పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించి నందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు....**

**అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు.**

ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.**31.05.2025** తేదిన పదవీ విరమణ చేసిన 08 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

**పదవీవిరమణ పొందిన వారి వివరాలు :**

| **క్ర.సం** | **పేరు** | **హెూదా** | **విధులు నిర్వహణ** |
|---|---|---|---|
| (1) | శ్రీ సి.హెచ్.శ్రీనివాస రావు | సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు | సి.ఎస్.బి. |
| (2) | శ్రీ బి.ఈ.వేంకటేశ్వర రావు | సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు | జగ్గయ్య పేట |
| (3) | శ్రీ ఎస్.సత్యనారాయణ | రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ | సి.ఏ.ఆర్. |
| (4) | శ్రీ కె.వి.ఎల్.నారాయణ | అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ | పటమట పి.ఎస్. |
| (5) | శ్రీ సయ్యద్ రియాజుద్దీన్ | అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ | రెండవ ట్రాఫిక్ పి.ఎస్. |
| (6) | శ్రీ సి.హెచ్.వేంకటేశ్వర రావు | అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ | తిరువూరు. |

| | | | |
|---|---|---|---|
| (7) | శ్రీ బక్కా శ్రీనివాస రావు | హెూంగార్డు | సౌత్.ఎ.సి.పి. ఆఫీసు |
| (8) | శ్రీమతి కొల్లూరి నాగేశ్వరి | హెూంగార్డు | వన్ టౌన్ పోలీస్ స్టేషన్ |

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు, ఎ. ఓ. శ్రీమతి సునీత గారు, ఎ. ఆర్. ఎ.సి.పి. డి. ప్రసాదరావు గారు, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీ శ్రీనివాసరావు గారు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

* * *